RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 177 | జులై 28 మంగళవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 177 | July 28 Tuesday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం

2

# పార్లమెంట్‌లో గందరగోళం

**ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్**
**విద్యార్థులపై కేసుల ఎత్తివేత,**
**లాఠీఛార్జి ఘటనలపై విపక్షాల నిరసనలు**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
పార్లమెంట్ ఉభయసభల్లో విద్యార్థులపై కేసుల ఎత్తివేత, లాఠీఛార్జి ఘటనలపై విపక్షాల నిరసనలతో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూ సభలో నినాదాలు చేశాయి. ఈ అలజడి మధ్యలోనే కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన 'యాంటీ పేపర్ లీక్ (సవరణ) బిల్లు-2024'ను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. విపక్షాల ఆందోళనల నడుమే ప్రధాని కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలకు అడ్డుకట్ట వేసి, పరీక్షల నిర్వహణను మరింత పటిష్ఠం చేసేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.
నూతన సవరణ బిల్లు ప్రకారం నిందితులకు విధించే శిక్షలను తీవ్రతరం చేశారు. జైలు శిక్ష కాలపరిమితిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచగా, జరిమానా మొత్తాన్ని రూ.10 కోట్ల వరకు పెంచుతూ నిబంధనలు చేర్చారు. లీకేజీ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ఇకపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) ద్వారా విచారణ చేపట్టి, రెండు నెలల్లోనే దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి చేశారు. అలాగే ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణలతో కేసు నమోదు అయిన 90 రోజుల్లోనే తీర్పు వెలువరించేలా ప్రతిపాదించారు. అంతేకాకుండా, హైకోర్టులో అప్పీల్‌కు 30 రోజుల గడువు ఇస్తూ, అప్పీలుపై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాలని నిర్దేశించారు.
పరీక్షల్లో సాంకేతిక భద్రత, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పుల కోసం నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యుల ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించేలా పాలనాపరమైన చర్యలు చేపట్టారు. నూతన విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పారదర్శక వ్యవస్థ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కాగా, ఈ బిల్లు తీవ్ర ప్రాధాన్యం కలిగినది

➤ మిగతా 2వ పేజీలో..

# అల్పాహారాన్ని ప్రారంభించిన భట్టీ



**ఖమ్మం జనసంఘర్షణ**
తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, పోషకాహార భద్రతను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని' ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు నెలకొన్నప్పటికీ ఏ విద్యార్థి కూడా ఖాళీ కడుపుతో బడికి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. ఆకలితో వచ్చే పిల్లలు చదువుపై ఏకాగ్రత చూపలేరని, వారి అభ్యాస సామర్థ్యాలను పెంచడమే కాకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యమని చెప్పారు. ఒక రాష్ట్రం లేదా దేశం అభివృద్ధి చెందాలంటే

➤ మిగతా 2వ పేజీలో..

# సింగరేణిపై నిర్లక్ష్యం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో నడుస్తున్న సింగరేణిని రాజకీయ వేదికగా మార్చుకుని ఆదాయానికి గండికొట్టారని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ తో పాటు ఇతర అవసరాలకు బొగ్గు వాడుకుని బిల్లులు చెల్లించకపోవడంతో సంస్థపై ఏకంగా రూ.54,000 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని, దేశంలో ఏ ప్రభుత్వ రంగా సంస్థకు ఇంత

➤ మిగతా 2వ పేజీలో..

# కృష్ణా నదీ జలాల వాటాల్లో విచారణ వాయిదా



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
కృష్ణా నదీ జలాల వాటాలకు సంబంధించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, కేసుకు ఉన్న ప్రాధాన్యం రీత్యా సుదీర్ఘ విచారణ అవసరమని అభిప్రాయపడింది. అందుకే దీనిని ప్రత్యేక బెంచ్ విచారణకు బదిలీ చేస్తున్నట్లు వెల్లడిస్తూ, తదుపరి విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది. ఇదే సమయంలో తమకు అనుకూలంగా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ప్రస్తుతానికి ఎలాంటి

➤ మిగతా 2వ పేజీలో..

# ఇంద్రకీలాద్రిపై ఆషాడం ఉత్సవాలు



**విజయవాడ జనసంఘర్షణ**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో ఆషాఢ మాస శాకంబరీ ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.
మూడు రోజుల పాటు వేడుకగా సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మవారు వివిధ రకాల తాజా ఆకుకూరలు, కూరగాయలు, వర్ణరంజితమైన ఫలాల విశేష అలంకరణలో శాకంబరీ దేవిగా భక్తులకు దివ్యదర్శనమిస్తున్నారు. కేవలం మూలవిరాట్ మాత్రమే కాకుండా ఆలయ ప్రాంగణం, మంటపాలు మొత్తాన్ని విభిన్న రకాల కూరగాయలతో కన్నులపండువగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి, దేశమంతా సస్యశ్యామలంగా వర్ధిల్లాలనే మహా సంకల్పంతో ప్రతి ఏటా ఆషాఢ మాసంలో ఈ శాకంబరీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.
ఈ పవిత్ర మహోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తరించడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు ఇంద్రకీలాద్రికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తుల 'జై దుర్గా.. జై జై దుర్గా' నామస్మరణలతో కొండపైన ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో

➤ మిగతా 2వ పేజీలో..

# బంగళాఖాతంలో వాయుగుండం

**హైదరాబాద్ జనసంఘర్షణ**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో వర్షాల హోరు మొదలుకానుంది. వాయవ్య బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం స్థిరపడి వాయుగుండంగా మారింది. ఇది తదుపరి 24 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, సోమవారం పారాదీప్-సాగర్ ద్వీపాల మధ్య తీరం దాటనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం

➤ మిగతా 2వ పేజీలో..

# పార్లమెంట్‌లో గందరగోళం

**మొదటిపేజీ తరువాయి..** కావడంతో దీనిపై చర్చకు స్పీకర్ ఓంబిర్లా అనుమతించి, మధ్యాహ్నం వరకు సూచనలు ఇచ్చేందుకు గడువు నిశ్చయించారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం ఇదంతా పైపై మెరుగు అని, విద్యార్థుల నిరసనలకు సమాధానం చెప్పాలని పట్టుబట్టడంతో సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది.

# కృష్ణా నదీ జలాల వాటాల్లో విచారణ వాయిదా

**మొదటిపేజీ తరువాయి..** మధ్యంతర ఉత్తర్వులూ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు వల్ల తమకు అన్యాయం జరుగుతుందని అభ్యంతరం వ్యక్తం చేసిన ఏపీ ప్రభుత్వం, ఆ తీర్పును కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అమలు చేయకుండా నిరోధించాలని కోరుతూ అత్యున్నత నాయస్థానాన్ని ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# బంగళాఖాతంలో వాయుగుండం

**మొదటిపేజీ తరువాయి..** తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నాలుగు నుంచి ఐదు రోజుల పాటు, అంటే జూలై 31 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ పరిధిలోని ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని హెచ్చరించింది.

అలాగే నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, సిద్ధిపేట, జనగామ, కరీంనగర్, హనుమకొండ, వరంగల్, నారాయణపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు నమోదు కానుండగా, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి చినుకులు పడే సూచనలు ఉన్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉండటంతో పాటు వాగులు, వంకలు ఉప్పొంగి రాకపోకలకు ఆటంకం కలగొచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, వరద నీరు ప్రవహించే ప్రాంతాలకు దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా, ఈ జూలై నెలలో తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర వర్షపాతం లోటు నమోదైంది. సాధారణంగా పడాల్సిన 227.4 మిల్లీమీటర్లకు గాను కేవలం 109.7 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు కావడంతో దాదాపు 43 శాతం లోటు ఏర్పడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. ద్రోణి ప్రభావంతో కురిసే ఈ వర్షాలు రైతులకు కాస్త ఊరటనిచ్చే అవకాశం ఉంది.

## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

**విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం**

**యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్**

**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థి, యువత జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. మరోవైపు యువత ఎన్నికల్లో పోటీ చేసేలా వయసును 21 ఏళ్లకు తగ్గించాలని కొత్త డ్రామా షురూ చేశారని విమర్శించారు. ఈ క్రమంలో విద్యాశాఖ వైఫల్యాన్ని అంగీకరిస్తూ యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, న్యాయశాఖ తదతర శాఖలను సిఎం సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని ఆయన మీడియా సమావేశంలో మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఖర్గేను తీసేసి యువనేతను ఎన్నుకోవచ్చు కదా..? అని ప్రశ్నించారు. భాజపా జాతీయ అధ్యక్షుడిగా యువ నాయకుడు నితిన్ నబీన్‌ను చేశామని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని డైవర్ట్ చేయడానికే.. 21 ఏళ్లకు పోటీ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి, స్కూటీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి... విద్యా శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి నిజాయితీ చాటుకున్నారని, తెలంగాణలో రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి చెల్లించకుండా తాత్సారం చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. విద్యార్థులు, యువత జీవితాలతో చెలగాటమాడు తున్న రేవంత్ రెడ్డి సర్కార్ క్యాండిల్ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అదే క్యాండిల్‌తో విద్యార్థులు, యువత వారిని తగలబెడతారన్నారు. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో విదేశీ హస్తం ఉందని ఆరోపించారు. యువత, కాంగ్రెస్ నిరసనలతో కేంద్రం దిగి వచ్చిందనే మాటలు అవాస్తమన్నారు. యువతకు 21 ఏళ్లకే ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలన్న రేవంత్ వ్యాఖ్యలను రాంచందర్‌రావు ఖండించారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం సీఎంకు లేదని, ఈ అంశం కేంద్ర ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందన్నారు. యువతను తప్పుదోవ

# అల్పాహారాన్ని ప్రారంభించిన భట్టీ

**మొదటిపేజీ తరువాయి..** మానవ వనరులపై పెట్టుబడి పెట్టడం అత్యంత కీలకమని, సహజ వనరులతో పాటు మానవ వనరుల వికాసానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 22 లక్షల మంది విద్యార్థులకు రోజూ ఉదయం అల్పాహారం అందించడం అనేది దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలోనే ఒక అరుదైన, బృహత్తర కార్యక్రమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని వెల్లడించారు. విద్యార్థుల శారీరక వికాసానికి అవసరమైన పోషకాలు అందించేందుకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి జావ ఇచ్చేలా ప్రత్యేకంగా మెనూ రూపొందించినట్లు వివరించారు. పాలన అంటే కేవలం అధికారం చెలాయించడం కాదని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే అసలైన ప్రజాపాలన అని వ్యాఖ్యానిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలోని ఆనందమే తమ పాలనకు నిదర్శనమని అన్నారు.

పాదయాత్ర సమయంలో మధిర నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా చూశానని, నాడు ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చాక క్రమంగా నెరవేరుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రూ.9,000 కోట్లు జమ చేశామని, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా రూ.20,000 కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని గుర్తుచేశారు. నిరుపేదల ఆరోగ్య భద్రత కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను కొందరు ఉచితాలు అని అనడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. తనపై నమ్మకంతో గెలిపించిన మధిర ప్రజల వల్లే తనకు ఈ స్థాయి దక్కిందని కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ అల్పాహార పథకం దశలవారీగా రాష్ట్రమంతటా విస్తరించి ప్రతీ విద్యార్థికి అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు.

# రంగనాథ్‌పై హైకోర్టు ఆగ్రహం

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. పదేపదే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయస్థానం, ఆయన్ను వెంటనే హైడ్రా కమిషనర్ పదవి నుంచి తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) ని ఆదేశించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట సర్వే నంబర్లు 1, 2లోని 40 ఎకరాల ప్రైవేటు భూమికి సంబంధించి హైకోర్టు గతంలో ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, అక్కడ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారంటూ శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి.

విచారణ వేళ రంగనాథ్‌పై ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలు కావడాన్ని ధర్మాసనం తీవ్రంగా ఆక్షేపించింది. సెక్రటరీ ర్యాంక్‌లో ఉన్న ఉన్నతాధికారి న్యాయస్థానాల ఆదేశాలను ఇన్నిసార్లు ధిక్కరించడం సమంజసం కాదని, ఒకే పిటిషన్‌కు సంబంధించి పదేపదే ఉల్లంఘనలకు పాల్పడటం తీవ్రమైన నేరమని స్పష్టం చేసింది. ఇలాంటి అధికారి ఇదే పోస్టులో కొనసాగితే చట్టబద్ధమైన పాలన (=బశ్రీవ శీట ꠸ఖుష) దెబ్బతింటుందని, ఆయన్ను తప్పించడం మినహా మరో మార్గం లేదని వ్యాఖ్యానించింది. రంగనాథ్ స్థానంలో చట్టాలను గౌరవించే అర్హత కలిగిన మరొక అధికారిని నియమించాలని ప్రభుత్వానికి సూచించింది.

ఈ క్రమంలో రంగనాథ్ స్వయంగా కోర్టుకు హాజరై అఫిడవిట్ ద్వారా న్యాయస్థానానికి క్షమాపణలు తెలిపారు. కోర్టుల పట్ల, న్యాయ వ్యవస్థ పట్ల తనకు పూర్తి గౌరవం ఉందని పేర్కొంటూ, లోతుకుంటలోని సదరు భూమిలోకి తమ సిబ్బంది వెళ్లలేదని, పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కూడా జోక్యం చేసుకుని పూర్తిస్థాయి అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపినప్పటికీ, న్యాయస్థానం మాత్రం వరుస కోర్టు ధిక్కరణ పిటిషన్ల నేపథ్యంలో కమిషనర్‌ను మార్చాల్సిందేనని స్పష్టం చేసింది.

# సింగరేణిపై నిర్లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** భారమేదీ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో గనుల కేటాయింపు ప్రక్రియల్లో పాల్గొనకపోవడం, 2015లో కేటాయించిన ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను పట్టించుకోకపోవడం వల్ల సంస్థ కొత్త రాబడులను కోల్పోయిందని ఆరోపించారు. అయితే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చొరవతో ఒడిశాలో అవసరమైన అనుమతులు ఇప్పించి నైనితో పాటు తాడిచర్ల-2 బ్లాక్ ప్రాజెక్టులకు మార్గం సుగమం చేశామన్నారు. అలాగే మణుగూరులోని పీకేవోసీ (పి.కె.ఓ.సి) డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ కోల్ బ్లాక్ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడం సరికాదని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో పోటీ నుంచి తప్పుకుని, ఆ బ్లాకు సింగరేణికి దక్కేలా చూడాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. నైని, తాడిచర్ల-2, పీకేవోసీ గనులు సింగరేణికి దక్కితే దాదాపు 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ద్వారా రూ.1.95 లక్షల కోట్ల టర్నోవర్ సాధించవచ్చని, రాష్ట్రానికి రూ.40,000 కోట్ల మేర లాభం చేకూరడంతో పాటు 6,500 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'ను స్వాగతించాల్సింది పోయి కాంగ్రెస్ అడ్డుకోవడం విచారకరమన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడాలంటేనే వణుకు పుట్టేలా కఠిన నిబంధనలతో ఈ చట్టాన్ని తెచ్చామని పేర్కొంటూ, తెలంగాణలో జరిగిన పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంద్రకీలాద్రిపై ఆషాడం ఉత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..** మారుమోగుతోంది. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి అలంకరణకు ఉపయోగించిన కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా 'కదంబ ప్రసాదం' తయారు చేసి భక్తులకు అందజేస్తున్నారు. ఈ దివ్య ప్రసాదాన్ని స్వీకరిస్తే సమస్త ఆరోగ్య సమస్యలు, సమస్త రుగ్మతలు నయమై పరిపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాగా, ఆలయానికి విచ్చేస్తున్న వేలాది మంది భక్తులకు దర్శనం, క్యూలైన్లు, ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

**ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా**

**చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం**

**న్యూఢిల్లీ, :** నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం ద్వారా రైతులు పారిశ్రామికవేత్తలుగా మారే అవకాశం ఉంది

❑ **జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)





తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం ద్వారా రైతులు పారిశ్రామికవేత్తగా మారే అవకాశంఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం పై రైతులకు కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు మహిపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు సమావేశం లో ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, డిఆర్డిఓ శ్రీనివాసరావు, రైతులు ప్రజాప్రతినిధులతో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో అదనపు ఆదాయాన్ని, ఆర్థిక భద్రతను అందించే ముఖ్యమైన వ్యవసాయాధారిత, ఉద్యాన అనుబంధ రంగాలుగా చెప్పుకోవచ్చు అన్నారు. నిరుద్యోగ యువత, మహిళలు, రైతులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించబడతాయి అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా సబ్సిడీలు, శాస్త్రీయ పద్ధతిలో శిక్షణా కార్యక్రమాల ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు ఆదాయం పెంపొందించే విధంగా తేనె, పుట్టగొడుగుల ఉత్పత్తులకు మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని యూనిట్ల ఏర్పాటు చేసుకోవాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో కుటీర పరిశ్రమగా పుట్టగొడుగుల సాగు, తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. ఉద్యాన వన, పట్టు పరిశ్రమ శాఖల ద్వారా అందే సబ్సిడీలు, శిక్షణ వివరాలు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికను వేధించిన కేసులో నిందితుడికి ఏడాది జైలు రూ.20 వేల జరిమాన

❑ **లవ్ లెటర్ రాసి.. బెదిరింపులకు పాల్పడిన యువకుడికి జైలు శిక్ష.**
❑ **మెదక్ జిల్లాఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)




ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానంటూ లేఖ రాసి వేధించిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు. చాకలి కుమార్ (21) టిప్పర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానని చెబుతూ లవ్ లెటర్ రాశాడు. ఆ లేఖను బాలికకు ఇవ్వాలని తన స్నేహితుడు మహేష్‌కు ఇచ్చాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు తెలపగా, వారు గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పెద్దలు కుమార్‌ను పిలిపించి ప్రశ్నించగా, లేఖ తానే రాసినట్లు అంగీకరించాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న కుమార్ 19-02-2023న సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామ పెద్దల దృష్టికి విషయం తీసుకెళ్లినందుకు బాలిక తల్లిదండ్రులను బూతు మాటలతో దూషిస్తూ, వారిని చంపి జైలుకు వెళ్తానంటూ బెదిరించాడు. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు శివంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ, కేసు దర్యాప్తు అధికారి రవికాంత్‌రావు కేసు నమోదు చేసి, పూర్తి స్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టులో వాదనలు వినిపించారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడు కుమార్‌కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ ఆనంద్, భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేతా సహకరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# రామాయంపేట మండల సర్పంచులు, మండల స్థాయి అధికారులతో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సురేష్ సిపిఓ అధ్యక్షతన జరిగింది

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేటలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సురేష్ సిపిఓ అధ్యక్షతన మండల సర్పంచులు మండల స్థాయి అధికారులు,వి బి జి ఆర్ ఏ ఎం జి జి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. జలసిరికి సంబంధించిన పనుల గురించి ప్రభావం గురించి, పంటల మార్పిడి గురించి అధికారులు వివరించడం జరిగింది. సర్పంచులు తమకున్న సందేహాలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జలసిరి కార్యక్రమాల ద్వారా ఒడిసి పట్టడానికి ఫాం పాండ్, సోక్ పిట్ బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ చేయించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్ గారు సిపిఓ, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్, వెటర్నరీ ఆఫీసర్, ఏ ఈ, పి ఆర్,ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్, విబిజిఆర్ఏఎం జి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

❑ **కామ్రేడ్ దూడ భూదేవి కుటుంబానికి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి చేయూత.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 27 (జన సంఘర్షణ)




మెదక్ పట్టణంలోని పిల్లికోటల్ డబుల్ బెడ్‌రూం కాలనీకి చెందిన కామ్రేడ్ దూడ భూదేవి మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతి రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన పట్టణ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా దూడ భూదేవి చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు చంద్రమోహన్ గౌడ్, తలారి సంతు,నాగరాజు, జగదీష్, కిరణ్ గౌడ్,వడ్ల నాగరాజు,ఇప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 27 (జన సంఘర్షణ)






గోమాతను జాతీయ జంతువు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణం శ్రీ కోదండ రామాలయం నుండి మెదక్ కలెక్టరేట్ వరకు గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్,బి జే వై ఏం ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా సేకరించిన ఒక్క లక్ష సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ప్రజవాణి అదనపు జిల్లా కలెక్టర్ నగేష్ కు వినతి పత్రం సమర్పించారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించి, గోవుల సంరక్షణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గోమాత సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గడ్డం శ్రీనివాస్ నాయని ప్రసాద్ మెదక్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని విజ్ఞాన శిఖరాలకు చేర్చిన మహనీయుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 27 (జన సంఘర్షణ)




భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా చిరస్థాయిగా నిలిచిన భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్.ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వారికి మా హృదయపూర్వక ఘన నివాళులు. ఆయన చూపిన క్రమశిక్షణ, దేశభక్తి, శాస్త్ర విజ్ఞానంపై అంకితభావం, యువతలో నింపిన ఆత్మవిశ్వాసం ఎల్లప్పుడూ మనకు ఆదర్శం. కలలు కనండి.ఆ కలలను నిజం చేసుకునేలా కష్టపడండి అనే ఆయన సందేశం ప్రతి భారతీయుడికి శాశ్వత స్ఫూర్తి. డాక్టర్.ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిద్దాం. భారత అభివృద్ధికి మన వంతు కృషి చేద్దాం. మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.

# ముత్తాయిపల్లి గ్రామానికి చెందిన మన్నె గురువు యాక్సిడెంట్లో మరణించడం జరిగింది

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం ముత్తాయిపల్లి గ్రామానికి చెందిన మన్నే గురువు ఆక్సిడెంట్ లో మరణించారు. ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి ఊరికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తదనంతరం గ్రామ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్‌కి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, బిక్షపతి, రాజు, సురేష్, బాలకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలబోయిన శ్యామమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా మెదక్ మండలం ముత్తాయికోట గ్రామానికి చెందిన ఏలబోయిన శ్యామమ్మ అకాలమరణం చెందడం అత్యంత విచారకరం. ఈ దుర్ఘటన నేపథ్యంలో హవేలి ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముత్తాయికోట సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించడం వారి సేవా భావానికి నిదర్శనం. ఇలాంటి కష్టసమయంలో ప్రజలతో నిలబడటం నిజమైన నాయకత్వ లక్షణం. మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండి పనిచేస్తున్న కిరణ్ గౌడ్ సేవలు అభినందనీయం. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి నాయకత్వం మరింత బలపడాలని ఆశిద్దాం.

# ముగ్గురు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి

❑ **పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుంది.**
❑ **ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.**
❑ **మెదక్ జిల్లా ఎస్పీడి. వి. శ్రీనివాస రావు.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు, జైపాల్‌రెడ్డి, కృష్ణమూర్తిలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పదోన్నతి పొందిన అధికారులకు ఎస్సై ర్యాంక్ చిహ్నాలను అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని, అధికారులు తమ విధులను అంకితభావంతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతల్లో రాణిస్తూ పోలీస్ శాఖకు, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# అంబులెన్స్ రాక అవస్థలుపడుతున్నారు..

❑ **రోడ్డు వేసి గిరిజనులను కాపాడండి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



ఆపద సమయంలో 108కు ఫోన్ చేస్తే అంబులెన్సు రాని నెలకొంది. కాంట్రాక్టర్ టెండర్ వేసిన నెలలు గడుస్తున్న రోడ్డు వెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తున్నారాని సంగయ్ పేట సర్పంచ్ కాంతమ్మ ప్రభాకర్ రోడ్డు కూల్చారం మండలం గ్రామంలోని రోడ్డు సౌకర్యం లేక ప్రజలకు రాకపోకలు ఇబ్బంది అవుతుందని కూల్చారం మండలం సంగయి పేట గ్రామ సర్పంచ్ పుత్ర ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లోని ప్రజావాణిలో జిల్లా అడిషనల్ నగేష్‌కు వినతి పత్రం అందజేశారు. చిన్నపాటి వర్షలతో బురదగా మారి నడవలేని పరిస్థితి నెలకొందని వెంటనే రోడ్లు వేయంచాలని కోరారు. బురదలో నడవలేక జారి పడితే వృద్దులకు కాళ్ళు, నడుములు వీరిగాయి. అనేకమంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ స్పందించి వెంటనే రోడ్లు వేయించండి. అలాగే పైన ఉన్న వారికి నీళ్ల ప్రజలు అవస్థలు పడుతూన్నారని చెప్పారు.

జన సంఘర్షణ
మంగళవారం 28 జూలై 2026

# నడవలేని వృద్ధుడి కన్నీటి వ్యథ

- వెంటనే స్పందించిన ఎస్పీ.
- ప్రజావాణికి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వృద్ధుడి దీనస్థితి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు దృష్టిని ఆకర్షించింది. నడవలేని స్థితిలో ఉన్న నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భద్రయ్య (75) పోలీస్ కార్యాలయానికి రావడాన్ని రిసెప్షన్ సిబ్బంది సరిత గమనించి వెంటనే ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వృద్ధుడి పరిస్థితిని తెలుసుకున్న ఎస్పీ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా తన కార్యాలయం నుంచి బయటకు వచ్చి భద్రయ్య వద్దకు వెళ్లి, ఆప్యాయంగా పలకరిస్తూ ఆయన సమస్యను అడిగి తెలుసుకున్నారు.తనకు చెందిన 36 గుంటల భూమిని తన ఇద్దరు కుమారులు నోముల రాజు,నోముల శ్రీనివాస్ తనకు తెలియకుండా తమ పేర్లపై అక్రమంగా పట్టా పుస్తకాలు చేసుకున్నారని భద్రయ్య కన్నీటి పర్యంతమవుతూ ఎస్పీకి వివరించారు. అంతేకాకుండా, తన కుమార్తె లావణ్యను ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, తనను సరిగా చూసుకోవడం లేదని, అన్నం కూడా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుడి బాధను సానుభూతితో విన్న జిల్లా ఎస్పీ వెంటనే స్పందించారు. బాధితుడికి అండగా నిలుస్తూ, సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్



ఎస్‌ఐ రంజిత్‌రెడ్డికి ఫోన్ ద్వారా ఆదేశించారు. బాధితులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# తిరుమలాపూర్ గ్రామంలో ఘనంగా గ్రామసభ












పోతంగల్, జూలై 27 (జన సంఘర్షణ):
పోతంగల్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల గ్రామసభ, బాలల గ్రామసభలను కూడా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, నీటి సంరక్షణ, బాలల రక్షణ, మత్తు పదార్థాల నివారణ తదితర అంశాలపై పలు తీర్మానాలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి నల్లాకు ట్యాప్ ఏర్పాటు చేసుకోవాలని, నీటిని వృథా చేస్తే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రూ.5,000 జరిమానా విధించేలా తీర్మానం చేశారు. నీటి నిల్వ కోసం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత (సోక్‌పిట్) నిర్మించుకోవాలని, పంట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించరాదని, బాల్య వివాహాలు జరిగినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామపంచాయతీ తీర్మానించింది. ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేస్తే రూ.5,000 జరిమానా విధించేలా నిర్ణయించారు. గ్రామంలో డ్రగ్స్, గంజాయి విక్రయాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గంజాయి లేదా డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తుల గురించి సమాచారం అందించి పట్టించేవారికి గ్రామపంచాయతీ తరఫున రూ.10,000 నగదు రివార్డు అందజేస్తామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి సేవిస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కిరాణా దుకాణాల్లో 21 సంవత్సరాలు నిండని వారికి సిగరెట్లు, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించరాదని, విక్రయిస్తే రూ.5,000 జరిమానా విధించేలా తీర్మానం చేశారు. అలాగే కిరాణా దుకాణాల్లో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) వస్తువులను విక్రయిస్తే రూ.5,000 జరిమానా విధిస్తామని గ్రామపంచాయతీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయి సైదవ్వ, ఉప సర్పంచ్ సంజీవ్, వార్డు సభ్యులు ఆస్మా బేగం, రమాబాయి, లక్ష్మీబాయి, లక్ష్మి, కాశయ్య, సీఏ అనుజ, ఫీల్డ్ అసిస్టెంట్ జైరాం, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు గంగాధర్, శంకర్ పటేల్, నాగేశ్వరరావు పటేల్, లింగయ్య, లాలయ్యతో పాటు డ్వాక్రా సంఘాల మహిళలు హన్మవ్వ, సుజాత, రుక్మవ్వ, నవిస్, పోశవ్వ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన జిల్లాలోని శ్రీనిధి రుణాల రికవరీని చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను అధికారి ఆదేశించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27: (జన సంఘర్షణ)
జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, వచ్చే రెండు నెలల్లో కనీసం 90 శాతం రికవరీ సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్త్రీ నిధి సమీక్ష కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, మెప్మా పిడి.హనుమంత రెడ్డితో కలిసి జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ,పెండింగ్ బకాయిలు, మండలాల వారీ పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. రికవరీ శాతం తక్కువగా ఉన్న మండలాలు ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులను నేరుగా ప్రశ్నించిన కలెక్టర్ వెనుకబడిన కారణాలను విశ్లేషించి ఆయా మండలాలకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్త్రీ నిధి రికవరీలో జిల్లా 46 స్థానంలో ఉందన్నారు. అధికారులుబాధ్యతాయుతంగా పనిచేసి రికవరీ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో 605 వివో లు ఉన్నాయని రుణాలు రికవరీ తక్కువ శాతం ఉన్న వివో లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి రుణగ్రహీతలకు అవగాహన కల్పించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు.వచ్చే రెండు నెలల్లో కనీసం 90 శాతం రికవరీ సాధించే లక్ష్యంతో ప్రతి రోజు ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు రికవరీ పురోగతి నివేదికలు సమర్పించాలని, రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, మెరుగైన పనితీరు కనబరిచిన మండలాలను అభినందిస్తామని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారణ చేస్తామని స్పష్టం చేశారు.మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు





రికవరీ ప్రణాళికలు రూపొందించి, వీవోలు,ఏపీఎంలు, మండల సమాఖ్యలు సమన్వయంతో పనిచేయాలని, బకాయిలు ఉన్న మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి అవసరమైతే

చేయాలని ఉద్దేశంతో చిన్న మధ్య తరహా పరిశ్రమలు నలుపు నెలకొల్పుకొని ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలకు మరింత ఆదాయ వనరులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్త్రీ నిధి జోనల్ మేనేజర్ టీ వీ రవికుమార్ మాట్లాడుతూ మండలాల వారీగా ప్రత్యేక ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. సకాలంలో రుణాలు చెల్లించే సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, రికవరీలో వెనుకబడిన మండలాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి శ్రీనిధి రీజనల్ మేనేజర్ గంగారం, ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోలు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో హెచ్.పీ గ్యాస్ గోదామును తక్షణమే ఏర్పాటు చేయాలి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



మెదక్ పట్టణంలో హెచ్ పి గ్యాస్ గోదం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు కలెక్టరేట్ ముందు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో వినియోగదారులు నిరసన వ్యక్తం చేశారు. గ్యాస్ వినియోగదారులు ప్రజావాణిలో వినతిపత్రం అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారులు మాట్లాడుతూ గతంలో మెదక్ పట్టణంలో గ్యాస్ గోదాం వినియోగదారులకు అందుబాటులో ఉండేదాని ఇప్పుడు మార్చడం వినియోదరాలు అవస్థలుపడుతున్నారని చెప్పారు.గ్యాస్ గోదాం పట్టణ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు గోదాం అనుకూలంగా ఉన్నదాని రాజకీయ నాయకులుతో ఎదురవుతున్నాయని తెలిపారు.మెదక్ నుండి కౌడిపల్లికి గ్యాస్ గోదాం తరలించడంలో మెదక్ ప్రాంత వాసులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రస్తుతం కౌడిపల్లి నుండి నర్సాపూర్ తరలించారు. మెదక్ పట్టణ ప్రజలు హెచ్ బి గ్యాస్ గోదాం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రజల సౌకర్యార్థం హెచ్పీ గోదామును మెదక్ పట్టణ ములో తక్షణమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిఐటియు మల్లేశం పాటు.వినియోగదారులు పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ..

కామారెడ్డి జిల్లా /జూలై 27/(జన సంఘర్షణ)




సదాశివనగర్ మండలం భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్' (కామారెడ్డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్సిల్, ఎరేజర్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. ఐ.ఎస్.ఆర్.డి సంస్థ అధ్యక్షురాలు రవళి, సీఈఓ రాజేందర్ (లింగంపల్లి గ్రామస్తులు) ముఖ్య అతిథులుగా విచ్చేసి 15 మంది నిరుపేద విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు రవళి మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థుల చదువుకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ విద్యారంగ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు సహాయం అందించిన సంస్థ నిర్వాహకులను గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ముత్తెన్న, హైమావతి, మాలతి, చింతల లింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన కారు

- మద్యం మత్తులో వేగంతో నడపడం ఈ ఘటనకు కారణం

కామారెడ్డి జిల్లా/జూలై 27/(జన సంఘర్షణ)
వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకూడదని ఒకవైపు ప్రభుత్వం, మరొకవైపు పోలీస్ శాఖ అవగాహన కల్పిస్తున్నప్పటికీ ,కొంతమంది వాహనాల్లో తాగడం ఒక అలవాటుగా మార్చుకున్నారు. ఇప్పటికే పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఎంతోమందిని పట్టుకొని జరిమానలు వేస్తున్నప్పటికీ,



కొంతమందిలో ఇంకా మార్పు కనిపించడం లేదు. బాన్సువాడ నుంచి బిచ్కుంద రోడ్డు మార్గాన అతివేగంగా మద్యం సేవించి కారు నడిపి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టారు. విద్యుత్ విరిగి నేలకొరిగింది. కారు విద్యుత్ స్తంభానికి ఢీ కొట్టి ముందున్న కల్వర్టుకు ఢీకొని నిలిచిపోయింది. ఈ కారులో నలుగురు యువకులు ఉన్నట్లు తెలుస్తుంది. కారులో ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా బయటపడ్డారు.

# ఆర్ఎంపి పియంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

- మాచారెడ్డి మండల అధ్యక్షుడుగా ప్రసాద్

కామారెడ్డి జిల్లా/జూలై 27/(జన సంఘర్షణ)



మాచారెడ్డి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఆర్ ఎం పి, పి యం పి వెల్ఫేర్ అసోసియేషన్ మాచారెడ్డి మండల్ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో బాగంగా కామారెడ్డి జిల్లా ఆర్ ఎం పి, పి యం పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు డాక్టర్ నిజ్జన విఠల్ ఆధ్వర్యంలో నూతనంగా బాడీ ఎన్నిక నిర్వహించారు. మండల అద్యక్షుడుగా సి హెచ్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా బి వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు కామరెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నిజ్జన విఠల్ తెలిపారు. ఈ కర్యక్రమాంలో సీహెచ్ బుచ్చిరెడ్డి, అంజిరెడ్డి, జె గంగాధర్, మాణిక్యం, షేక్ అజీజ్, గోపాల్ ,నారయణ, హరిశంర్, విజయ్ గౌడ్, కాళిదాసు, సంతోష్, వెంకటేష్, గంగారం, సంగయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

◆ అదనపు కలెక్టర్ నగేష్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)



ప్రజావాణి సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో భూభారతి 37, పెన్షన్లు 4,ఇందిరమ్మ ఇండ్లు 7, ఇతర 34 మొత్తం 82 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులందరూ ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిశీలనచేసి ,పరిష్కరించలన్నారు.

## అరుదైన ఓ నెగిటివ్ రక్తం అందించి ప్రాణదాతగా నిలిచిన వివేకానంద ఫౌండేషన్ సభ్యుడు

కోటగిరి, /జూలై 27/ (జన సంఘర్షణ):



కోటగిరి మండలానికి చెందిన జయశ్రీ అనే రోగికి అత్యవసరంగా అరుదైన ఓ నెగిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన వివేకానంద ఫౌండేషన్ గ్రూప్ సభ్యుడు సుబ్బారావు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన సుబ్బారావుకు వివేకానంద ఫౌండేషన్ తరపున ఫౌండర్ సంతోష్ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. 'రక్తదానం.. మహాదానం' అనే స్ఫూర్తితో సుబ్బారావు చేసిన సేవకు పలువురు అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్ఐఆర్ నమోదు పరిశీలన

◆ పరిశీలించిన మాజీ జడ్పీటిసి తానాజీరావు

కామారెడ్డి జిల్లా /జూలై 27/(జన సంఘర్షణ)



గాంధారి మండలం గండివేట్ గ్రామంలో జరుగుతున్న సర్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ పిలుపుమేరకు గండివెట్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, అర్హులైన ఓటర్లందరూ తమ తమ ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి, నిర్ణీత గడువు తేదీ లోపు సంబంధిత బీఎల్ఓ కు అందజేయాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలని సూచించిన గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు, మాజీ ఎంపీపీ బలరాం నాయక్, మాజీ సర్పంచ్ ఫారుక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, సీనియర్ నాయకులు రోడోళ్ళ గంగాధర్, దెంక బాలరాజ్, ఉపసర్పంచ్ పెద్ది కాశీరం, మాజీ కో – ఆప్షన్ ముస్తఫా, వార్డు మెంబెర్ బాబు, జస్వంత్ గౌడ్, ఉప్పు సాయిలు, డోళ్ల సాయిలు, అయ్యల గంగారాం, శివరాజ్, సురేష్, జీపీ సెక్రటరీ, ఈూా మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎజన్సీలో మూడు అంతస్తుల భవనం

◆ 1/70 చట్టం అమలులో ఉందా....?
◆ అధికారులకు బాధ్యత ఉందా...?
◆ ప్రజా సంఘాలు చూస్తూ ఉన్నారా....?
◆ కొమరం భీమ్ విగ్రహం కు అడ్డంకులు ఎవరు సృష్టిస్తున్నారు....?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై 27(జనసంఘర్షణ):



చర్ల మండలం, బస్టాండ్ నుంచి కాలేజీ రోడ్, ఏం పి డీ ఓ ఆఫీస్ రోడ్ లో మూడు అంతస్తుల భవన నిర్మాణం,ఎజన్సీ చట్టాలు అతిక్రామిస్తూ భవన నిర్మాణం జరుగుతుంది. ఈ భావన నిర్మాణం కు అనుమతులు ఎవరు ఇచ్చారు, ఎజన్సీ చట్టాలను దుర్వినియోగం కాకుండా కాపాడ వలసిన బాధ్యత అధికారులదా, ప్రజా ప్రతినిధులదా, ప్రజా సంఘాలదా, చట్టం అతిక్రమిస్తున్న భావన నిర్మాణ యజమానిదా, కొంత మేరకు ఐన ఎజన్సీ చట్టాన్ని అమలుచేయకపోతే సామాన్య ప్రజలు అడ్డుకుంటామని అభిప్రాయం తేలియజేశారు. ఎజన్సి చట్టాలు నిర్వర్యం వెనుక ఎవరున్నారు,మండలం లోని అనేక గ్రామీణ ప్రజలు భిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, దీనిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామీణ, పట్టణం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ఊరికి ఊటకుంట.. పొలానికి పంటకుంట.. ఇంటికి ఇంకుడు గుంత

◆ జలసిరి లక్ష్యాన్ని విజయవంతం చేయాలి...
◆ నీళ్లను డబ్బుల్లా పొదుపుగా వినియోగించాలి
◆ ఇందిరమ్మ ఇళ్లు, వి.బి.జి.ఆర్.ఏ.ఏం.జి., ఎన్ఎఫ్‌బీఎస్‌ల పురోగతిపై పలు సూచనలు
◆ జలసిరిపై ఎంపీడీవోలు జి.విష్ణు, చందర్ నాయక్ పిలుపు

పోతంగల్, జూలై 27 (జన సంఘర్షణ):

'డబ్బులను నీళ్లలా ఖర్చు పెట్టాలి' అనే నానుడి నుంచి ప్రస్తుతం 'నీళ్లను డబ్బుల్లా పొదుపుగా ఖర్చు చేయాలి' అనే పరిస్థితి వచ్చిందని కోటగిరి, పోతంగల్ ఎంపీడీవోలు జి.విష్ణు, చందర్ నాయక్ అన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జలసిరి, ఇందిరమ్మ ఇళ్లు, వి.బి.జి.ఆర్.ఏ.ఏం.జి. పురోగతి, ఎన్ఎఫ్‌బీఎస్ తదితర అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి.విష్ణు మాట్లాడుతూ గ్రామాల్లో జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మహిళా సంఘాల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రతి గ్రామంలో నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ' ఊరికి ఊటకుంట.. పొలానికి పంటకుంట ఇంటికి ఇంకుడు గుంతలిలి' అనే లక్ష్యంతో నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. జలసిరి లక్ష్యాల సాధనకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నీటి సంరక్షణలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు, వి.బి.జి.ఆర్.ఏ.ఏం.జి. పురోగతి, ఎన్ఎఫ్‌బీఎస్ తదితర అంశాలపై ఎంపీడీవోలు పలు సూచనలు చేశారు. ఆయా పథకాల అమలు, పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.విష్ణు, పోతంగల్ మండల స్పెషల్ ఆఫీసర్ మున్ని నాయక్, కోటగిరి ఏపీఎం భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధనరాజ్, ఏపీవో గంగారం, కోటగిరి, పోతంగల్ మండలాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.







# ప్రేమ పేరుతో మోసం చేస్తే ఊరుకునేది లేదు.. బాధితురాలికి న్యాయం చేయాలి!

◆ పెళ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం..
◆ గర్భసంచి ట్యూబులు దీనికి ముఖ్య సూత్రధారులు వైద్యుడు ఆర్ఎంపీ డాక్టర్ ఇలియాస్ తొలగించారని మహిళ సంచలన ఆరోపణలు....
◆ ఫిర్యాదు చేసినా అరెస్ట్ ఎందుకు చేయలేదు? పోలీసుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం
◆ బాధితురాలి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి....

బోధన్, జూలై 27 (జన సంఘర్షణ):






ప్రేమ పేరుతో ఓ మహిళను నమ్మించి, పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి సంవత్సరాల తరబడి సహజీవనం చేసి, అనంతరం పెళ్లికి నిరాకరించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోధన్ పట్టణంలోని ఉషోదయ కాలేజీ సమీపంలో నివాసం ఉంటున్న షేక్ సిమా తనకు జరిగిన అన్యాయంపై మీడియా ద్వారా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు పదేళ్ల క్రితం పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన, ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా ఉన్న దస్తాగిర్‌తో తనకు ప్రేమ పరిచయం ఏర్పడిందని తెలిపారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అనంతరం వివాహానికి నిరాకరించడంతో తన తల్లిదండ్రులు మరో వ్యక్తితో పెళ్లి చేశారని చెప్పారు. అయితే దస్తాగిర్ తన మొదటి భర్తను సంప్రదించి తమ మధ్య ప్రేమ వ్యవహారం ఉందని చెప్పడంతో కుటుంబంలో విభేదాలు ఏర్పడి చివరకు విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని ఆమె ఆరోపించారు. అనంతరం తల్లిదండ్రులు మరోసారి వివాహం చేసినప్పటికీ, రెండో భర్త వద్ద కూడా ఇదే విధంగా మాట్లాడి విడాకులు తీసుకునే పరిస్థితి కల్పించాడని ఆమె పేర్కొన్నారు. విడాకుల అనంతరం తనను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి బోధన్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని సుమారు ఆరు సంవత్సరాలుగా తనతో సహజీవనం కొనసాగించాడని ఆమె ఆరోపించారు. ఈ క్రమంలో తాను గర్భవతి కావడంతో గర్భస్రావం చేయించడమే కాకుండా, తన అనుమతి లేకుండానే గర్భసంచికి సంబంధించిన ట్యూబులను తొలగించే శస్త్రచికిత్స చేయించారని ఆరోపించారు. ఇప్పుడు పెళ్లి చేసుకోవడానికి పూర్తిగా నిరాకరిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో దస్తాగిర్‌తో పాటు తనకు వైద్యం చేసిన ఆర్ఎస్‌పీ ఆస్పత్రి వైద్యుడిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తగిన స్పందన లేదని ఆమె తెలిపారు.

**ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు ఎప్పుడు?**

బాధితురాలి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. అయితే కేసు నమోదైనప్పటికీ అరెస్టు జరగకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. బాధితురాలి ఆరోపణలు నిజమైతే ఇంత తీవ్రమైన ఆరోపణలను అధికారులు తేలిగ్గా తీసుకోకుండా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. "ప్రేమ పేరుతో మహిళలను మోసం చేసి, పెళ్లి హామీలతో వారి జీవితాలతో చెలగాటమాడే వారిపై చట్టం కఠినంగా వ్యవహరించాలి. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదు నమోదైన తర్వాత కూడా నిందితుడిని అరెస్టు చేయకపోవడానికి కారణమేంటి? దర్యాప్తు పేరుతో జాప్యం చేస్తే బాధితురాలికి న్యాయం ఎప్పుడు జరుగుతుంది?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల పూర్తి స్పందన వెలువడాల్సి ఉంది. ఆరోపణలు దర్యాప్తులో నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే వైద్యపరమైన ఆరోపణలపై సంబంధిత వైద్య అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, బాధితురాలికి న్యాయం జరిగేలా పారదర్శక దర్యాప్తు చేపట్టాలని, చట్టపరమైన ఆధారాలు ఉంటే నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రుద్రూర్ పోలీసుల తనిఖీల్లో 5 కిలోల గంజాయి పట్టివేత

◆ ఇద్దరు నిందితుల అరెస్ట్.. రెండు బైకులు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం

రుద్రూర్,) జూలై 27/ (జనసంఘర్షణ):



రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.50,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలై 26న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గంజాయి తరలిస్తున్నారనే సమాచారం మేరకు రుద్రూర్ పోలీసులు అంబం రోడ్డు వద్ద ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రెండు వేర్వేరు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వాహనాల పెట్రోల్ ట్యాంక్ కవర్లలో ప్లాస్టిక్ కవర్లలో దాచిన గంజాయిని గుర్తించారు. ఒకరి వద్ద 3 కిలోలు, మరొకరి వద్ద 2 కిలోలు.. మొత్తం 5 కిలోల గంజాయి లభించింది. అరెస్టయిన నిందితులను బీహార్ రాష్ట్రానికి చెందిన బల్వంత్ కుమార్ సింగ్ (37), కోటగిరి మండలంలోని వినాయక్ నగర్‌కు చెందిన లికర్ల్లి సంజీవ్ (37)లిగా పోలీసులు గుర్తించారు. విచారణలో బల్వంత్ కుమార్ సింగ్ కొంతకాలంగా కామాకి రైస్ మిల్లులో పనిచేస్తున్నట్లు, సుమారు మూడు సంవత్సరాల క్రితం కోటగిరిలోని బాలాజీ రైస్ మిల్లులో పనిచేస్తున్న కర్రెల్లి సంజీవ్‌తో పరిచయం ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఇద్దరూ కలిసి రైస్ మిల్లుల్లో పనిచేసే హమాలీలకు గంజాయి విక్రయించి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. బల్వంత్ కుమార్ సింగ్ బీహార్‌కు చెందిన రాహుల్ అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయి తీసుకువచ్చి, సంజీవ్‌తో కలిసి రైస్ మిల్లుల్లో పనిచేసే హమాలీలకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ విధంగా వచ్చిన డబ్బును ఇద్దరూ పంచుకునేవారని పోలీసులు తెలిపారు. జూలై 26న గంజాయిని విక్రయించేందుకు ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా పోలీసులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వీరికి గంజాయి సరఫరా చేసిన బీహార్‌కు చెందిన రాహుల్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అదేవిధంగా, వీరి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగించిన ఏడుగురిపై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో సహకరించిన ఏసీపీ సీసీఎస్, చీట్ ఫోర్స్, ఏసీపీ బోధన్, రుద్రూర్ సీఐతో పాటు పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. నిషేధిత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను విక్రయించినా, సరఫరా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ బోధన్ హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.







# వరి వద్దు ఆరుతడి పంటలే వేయండి

- ఇంటిగ్రేటెడ్ వ్యవసాయంతో రైతులు అధిక ఆదాయం పొందాలి.
- తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి.
- రైతులకు అందుబాటులో సమృద్ధిగా నాణ్యమైన విత్తనాలు,ఎరువులు.
- జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం.
- జిల్లా రైతులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.






ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధిజూలై 27(జన సంఘర్షణ)
ప్రస్తుత ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల సాగును రైతులు విస్తృతంగా చేపట్టాలని, ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తన మేళాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.సోమవారం, కౌడిపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి,రైతులతో మాట్లాడారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను రైతులు విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. ప్రతి ప్రాంతంలోని నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడి,ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.నాణ్యమైన విత్తనం అధిక దిగుబడికి పునాది.అనే లక్ష్యంతో రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు ప్రభుత్వం అందుబాటులోఉంచిందన్నారురైతులు తమ సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు అధిక సంఖ్యలో హాజరై, వ్యవసాయ శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారుల సలహాల మేరకు తమ ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలు, పశుసంవర్ధక రంగం, కూరగాయల సాగు వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను కలిపి చేపడితే రైతులకు సంవత్సరం పొడవునా ఆదాయం లభిస్తుందని వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. కూరగాయల సాగు ద్వారా అనేక మంది రైతులు మంచి లాభాలు పొందుతున్నారని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉద్యానవన పంటలను సాగు చేస్తే ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. పశుసంపద అభివృద్ధికి అవసరమైన మేత పంటల సాగుపై ప్రభుత్వం 75 శాతం సబ్సిడీ అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఈ ఓ లు) ఉద్యానవన పంటలు, ప్రత్యామ్నాయ పంటలు, ఆధునిక సాగు విధానాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.రైతుల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి అవసరమైన డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలు,నాణ్యమైన విత్తనాలు,సాంకేతిక సలహాలు సకాలంలో అందేలా వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని,రైతులకు అవసరమైన ప్రతి విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు. జిల్లాలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో వర్ష పాతం చాలా తక్కువగా నమోదు అవుతుందని, వర్షాధార పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అనంతరం కలెక్టర్, నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి లు విత్తన మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, అందుబాటులో ఉన్న విత్తనాలను పరిశీలించారు. రైతులకు అందిస్తున్న సేవలు, విత్తనాల నాణ్యత,సరఫరా ఏర్పాట్లపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ ,వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అక్రమ రవాణా కేసులో వ్యక్తిపై పీడీ యాక్ట్

- పలుమార్లు పట్టుబడినా తీరు మార్చుకోకపోవడంతో కఠిన చర్యలు..
- చర్లపల్లి జైలుకు తరలింపు

సిద్దిపేట, జూలై 27 (జన సంఘర్షణ):
రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వ్యక్తిపై పోలీసులు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని చర్లపల్లి జైలుకు తరలించారు. వివరాల్లోకి వెళితే.. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన బచ్చు రత్నాకర్ అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రేషన్ లబ్ధిదారులు, డీలర్ల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి వడ్డేపల్లి రైస్ మిల్లులో నిల్వ ఉంచి, అనంతరం బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. రత్నాకర్ గతంలోనూ ఇదే తరహా అక్రమ బియ్యం రవాణా వ్యవహారంలో ఆరుసార్లు పోలీసులకు పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. అయినప్పటికీ తన పద్ధతిని మార్చుకోకుండా మళ్లీ అక్రమ రవాణాకు పాల్పడటంతో పోలీసులు అతడిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వం రైస్ మిల్లర్లకు కేటాయించగా, మిల్లింగ్ అనంతరం ప్రభుత్వ గోదాములకు తరలించాల్సిన ధాన్యాన్ని కొందరు మిల్లర్లు అక్రమంగా బయట మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. కామారెడ్డి జిల్లాలో సుమారు రూ.20 కోట్ల విలువైన ధాన్యం గోల్‌మాల్ అయినట్లు, నిజామాబాద్ జిల్లాలోనూ భారీగా ధాన్యం అక్రమంగా బయట మార్కెట్‌కు తరలించినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. బియ్యం, ధాన్యం అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.



అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నట్లు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి దరఖాస్తు ప్రాసెస్‌కు లంచం డిమాండ్.. ఏసీబీకి చిక్కిన జీపీఓ!

- రూ.6 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

రంగారెడ్డి, /జూలై 27 /(జన సంఘర్షణ):
ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఎన్ని చర్యలు చేపడుతున్నా.. కొందరు అధికారులు మాత్రం లంచాల బాట వీడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా కళ్యాణ లక్ష్మి పథకం దరఖాస్తును ప్రాసెస్ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన ఓ గ్రామపంచాయతీ అధికారి ఏసీబీకి చిక్కిన ఘటన రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా దోమ మండలంలోని మోత్కూర్ గ్రామపంచాయతీ అధికారి (జీపీఓ) జగదీశ్, కళ్యాణ లక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఓ లబ్ధిదారుడి నుంచి దరఖాస్తు ప్రాసెస్ చేసేందుకు రూ.6,000 లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. లంచం ఇవ్వడం ఇష్టంలేని బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఫిర్యాదు ఆధారంగా పథకం ప్రకారం రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు.. జగదీశ్ లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. అనంతరం ఆయనను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిసింది.

**లంచం లేకుండా ప్రభుత్వ సేవలు అందేనా?**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలు, అర్హులైన కుటుంబాలకు అండగా నిలవాల్సి ఉండగా.. వాటి దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం కూడా లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో పని చేయించుకోవడానికి లంచం అడిగితే.. భయపడకుండా ఏసీబీని ఆశ్రయించాలి అనే అవగాహన ప్రజల్లో మరింత పెరగాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# సింగరేణి మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహణ

- రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్ పాల్గొనడం

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)



మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్ హాజరయ్యారు. అలాగే బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ రాథోడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి మండల బీజేపీ అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ముఖ్య అతిథులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా అజ్మీరా బిచ్చ నాయక్, గుగులోత్ మాన్సింగ్, కిషోర్, సురేష్, మూడ్ దశరథ్, గుగులోత్ హతిరాం నాయక్ (జిత్తా), తురక నారాయణ, శ్రీకాంత్, రమేష్, నరేష్, సురేష్, సుజాత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మార్చాలని హైకోర్టు ఆదేశం

- లోతుకుంట భూవివాదం కేసులో కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం..
- అర్హత కలిగిన అధికారిని నియమించాలని సీఎస్‌కు సూచన

హైదరాబాద్/, జూలై 27 /(జన సంఘర్షణ):



హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి నుంచి తప్పించి, ఆయన స్థానంలో అర్హత కలిగిన మరో అధికారిని నియమించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. లోతుకుంటలోని భూవివాదానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ వ్యవహారాల విచారణ సందర్భంగా సోమవారం హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తాజా మీడియా కథనాలు వెల్లడించాయి. కోర్టు ఆదేశాలను పదేపదే ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. లోతుకుంటలోని వివాదాస్పద భూమిలో హైడ్రా జోక్యంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్ల విచారణ సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. రంగనాథ్ తరఫున కోర్టు కోరిన క్షమాపణ అఫిడవిట్ సమర్పించకపోవడంపై కూడా న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను రిలీవ్ చేసి, ఆయన స్థానంలో తగిన అధికారిని నియమించాలని సీఎస్‌ను హైకోర్టు ఆదేశించినట్లు సమాచారం.

# ఎస్టీ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ


- భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం, జులై 27(జనసంఘర్షణ):
భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ ఆకస్మికంగా ఎస్టీ బాలికల హాస్టల్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలు, వసతి, ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్న సర్పంచ్ పూనెం కృష్ణ, సంబంధిత అధికారుల దృష్టికి వాటిని తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హాస్టల్‌లో విద్యార్థినులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినుల సంక్షేమం, భద్రత, విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ పూనెం కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్‌లో తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలి

- ఆధార్‌లో తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలి.
- 0-5 సంవత్సరాల పిల్లలకు,మొదటి సారి నమోదు చేసుకునే వారికి ఉచితంగా ఆధార్ నమోదు.
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.








**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)**
ప్రతి పౌరుడు తమ ఆధార్‌లో పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో ఈ డిస్టిక్ అధికారులు, ఆధార్ కేంద్రాల నిర్వహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఆధార్‌కు సంబంధించిన అన్ని వివరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సకాలంలో పొందాలంటే ఆధార్ వివరాలు ఖచ్చితంగా, తాజా సమాచారంతో ఉండడం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, బ్యాంకింగ్ సేవలు, విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ఉపాధి అవకాశాలు,ఆరోగ్య సేవలు, పెన్షన్లు, రేషన్, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, రైతులకు అందించే వివిధ రకాల ఆర్థిక సహాయాలు తదితర సేవలన్నింటికీ ఆధార్ కీలక గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతోందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌లో పేరు, జన్మతేదీ, చిరునామా, మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడీ (ఉన్నట్లయితే), బయోమెట్రిక్ వివరాలు తదితర సమాచారాన్ని సరిచూసుకుని అవసరమైతే వెంటనే నవీకరించుకోవాలని సూచించారు.ప్రత్యేకించి చిన్నారులు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ ఆధార్ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని కోరారు. ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయడం వల్ల ఓటీపీ ఆధారిత సేవలను సులభంగా పొందవచ్చని, అలాగే వివిధ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవడం మరింత సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.0-5 సంవత్సరాల పిల్లలకు,మొదటి సారి నమోదు చేసుకునే వారికి ఉచితంగా ఆధార్ నమోదు చేసినట్లు వివరించారు. 0-5 సంవత్సరాలు ,5 నుంచి 15 సంవత్సరాల వయస్సు పూర్తయిన పిల్లలకు తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను నవీకరించాల్సి ఉంటుందని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించి అప్‌డేట్ చేయించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఆధార్ నమోదు లేదా నవీకరణ కోసం సమీపంలోని ఆధార్ నమోదు కేంద్రాలు, పోస్టాఫీసులు, బ్యాంకులు లేదా ప్రభుత్వం గుర్తించిన సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. అవసరమైన గుర్తింపు, చిరునామా ధ్రువీకరణ పత్రాలతో హాజరై వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆధార్‌కు సంబంధించిన సమాచారం, మొబైల్ నంబర్ లేదా ఇతర వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, అధికారిక కేంద్రాల్లో మాత్రమే నమోదు లేదా నవీకరణ సేవలను పొందాలని సూచించారు. జిల్లాలోని ప్రతి కుటుంబం ఆధార్ వివరాలను ఒకసారి పరిశీలించి, అవసరమైన సవరణలు లేదా నవీకరణలు వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. ఆధార్ వివరాలు సక్రమంగా ఉండడం వల్ల ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందుతాయని, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిస్టిక్ మేనేజర్ సందీప్, మీ సేవ నిర్వాహకులు తదితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలు బేకాతర్..

- నిబంధనలు పాతర వేసి.. ఇసుక రవాణా అనుమతులు
- ఇది బీర్కూర్ రెవెన్యూ అధికారుల తీరు

**బీర్కూర్ /జూలై 27/(జన సంఘర్షణ)**
మంజీరా నదిలో, గోదావరి నదిలో ఇసుక మాఫియా చెలరేగి పోవడంతో ప్రభుత్వం ఇసుక మాఫియాకు కళ్లెం వేసి, రెవెన్యూ అధికారులకు, పోలీస్ శాఖకు, ఆర్టీవో శాఖకు అందుతున్న కాసులను అడ్డుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం అధికారులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని రెవెన్యూ అధికారులకు ఇసుక అక్రమంగా తరలిపోకుండా సూచనలు, సిఫార్సులు చేశారు. వీటిని బీర్కూర్ అధికారులు వీటిని ఖతర్ చేయకుండా సిఫార్సులను అమలు చేయకుండా ఇష్టరాజ్యంగా బీర్కూరు మండలం కిష్టాపూర్ ఇసుక రీచ్ నుంచి ఇసుక రవాణాలకు అనుమతులు ఇచ్చారు. ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం అక్రమ ఇసుక దందాకు కళ్లెం వేయాలని ఉద్దేశంతో ఇసుక రీచ్ వద్ద సీసీ కెమెరాలు, ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లకు జిపిఎస్ ఏర్పాటు, ఒకే వే బిల్లుతో ఒకే వాహనం వెళ్లే విధంగా పోర్టల్ ఏర్పాటు. కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయాలకు అనుసంధానం చేయాలని నిబంధన. క్యూఆర్ బార్కోడ్ తీసి బిల్లులు పెట్టాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. కానీ బీర్కూర్ రెవిన్యూఇన్స్ శ్రీనివాస్ రెడ్డి కి మన న్యూస్ రాష్ట్ర ప్రతినిధి, ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సిఫార్సుల విధంగా ఇసుక రీచ్ నుంచి ఇసుక రవాణా చేస్తున్నారా? అని వివరణ కోరగా తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ఎలాంటి సిఫార్సులు రాలేదని కొట్టిపారేశారు. ఇది ఉండగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయకు, పోలీస్ శాఖకు ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, తమకు ఎలాంటి సిఫార్సులు ప్రభుత్వం నుంచి రాలేదని ఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చెప్పడం కోసమెరుపు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం చేసిన సిఫార్సుల రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు, ఇసుక తరలి ఇస్తున్న ట్రాక్టర్లకు జిపిఎస్ ఏర్పాటు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయాలకు అనుసంధానం చేయకుండానే రెవిన్యూ అధికారులు పాత పద్ధతే అవలంబిస్తున్నారు. బీర్కూర్ మండలం కిష్టాపూర్ రీచ్ నుంచి సోమవారం ఇసుక తరలింపుకు అనుమతులు రెవెన్యూ అధికారులు ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన సిఫార్సులను పక్కనపెట్టి వారి ఇష్ట రాజ్యంగా ఇసుక తరలింపుకు అనుమతులు




ఇవ్వడం పట్ల వారు ప్రభుత్వం ఇచ్చిన సిఫార్సులను పక్కన పెట్టారు. సోమవారం కిష్టాపూర్ ఇసుక రీచ్ నుంచి పెద్ద ఎత్తున ట్రాక్టర్లు ఇసుక రవాణా ఇతర ప్రాంతాలకు తరలించారు. మరి ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం చేసిన సిఫార్సులను తుంగలో తొక్కినట్లే... ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బ్రిలియంట్ హైస్కూల్‌లో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: ఎస్ఐ యాసిర్ అరఫాత్
- మన కాలనీ - మన భద్రత - మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా అవగాహన

**ఆర్మూర్/జూలై 27/(జనసంఘర్షణ):**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని బ్రిలియంట్ హైస్కూల్‌లో "మన కాలనీ -- మన భద్రత -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ యాసిర్ అరఫాత్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ యాసిర్ అరఫాత్ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీ వంటి కీలక సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సైబర్ మోసాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో చర్చించాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో పాటు ప్రజలు, విద్యార్థులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపయోగకరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లీకేజీ లేకుండా చూడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

**ఉమ్మడి మెదక్ జిల్లల ప్రతినిధి జూలై 27(జన సంఘర్షణ)**
మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీ సమస్యలు రాకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మిషన్ భగీరథ నీటి సరఫరా సిబ్బందికి సూచించారుసోమవారం అల్లదుర్గ్, టేక్మాల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పంపింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీ సమస్యల లేకుండా చూడాలని, వర్షంకాలం నేపద్యంలో ట్యాంక్ లను ఎప్పటి కప్పుడు పరిశు భ్రంగా ఉండేలాచూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ నీటి సరఫరా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా నెట్‌వర్క్‌లపై 'ఈగల్ ఫోర్స్' ఉక్కుపాదం

- 7 టన్నులు.. 7,000 కిలోల గంజాయి స్వాధీనం

**నిజామాబాద్ జిల్లా,/ జూలై 27/ (జనసంఘర్షణ):**




నిజామాబాద్ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ విక్రయాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా 'ఈగల్ ఫోర్స్' పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న గంజాయి అక్రమ రవాణా సరఫరా వ్యవస్థను పూర్తిగా ఛేదించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు, రాష్ట్ర పోలీసు శాఖలు, పొరుగు రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. గంజాయి సాగు, రవాణా, నిల్వ, విక్రయాలకు పాల్పడుతున్న నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు తీసుకుంటూ, కీలక వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో భారీగా 7 టన్నులు అంటే సుమారు 7,000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**హెచ్చరిక....**

గంజాయి, డ్రగ్స్‌ను అక్రమంగా రవాణా చేయడం, నిల్వ చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి.

# మెదక్ జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ధ్రువపత్రాల పరిశీలన

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27: (జన సంఘర్షణ)**
మెదక్ ఐసీడీఎస్ (ఐసిడిఎస్) ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ టీచర్ (ఏ డబ్ల్యు డబ్ల్యు), మినీ అంగన్‌వాడీ టీచర్ (మినీ ఎడబ్ల్యూడబ్ల్యూ), అంగన్‌వాడీ హెల్పర్ (ఏ డబ్ల్యు హెచ్) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు షెడ్యూల్ విడుదలైంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూలై 29, 2026 మరియు జూలై 30, 2026 తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు మెదక్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో హాజరై తమ అసలు ధ్రువపత్రాలు సమర్పించాలని సీడీపీఓ (సిడిపిఓ) తెలిపారు.
ధ్రువపత్రాల పరిశీలన తేదీలు మెదక్-1 సూపర్వైజర్ పరిధి - 29-07-2026
మెదక్-2 సూపర్వైజర్ ఒ మెదక్ అర్బన్ పరిధి (ఏ డబ్ల్యు హెచ్లు) 30-07-2026
అభ్యర్థులు తీసుకురావాల్సిన ధ్రువపత్రాలు ఎస్ఎస్‌సీ (ఎస్ ఎస్ సి) ఉత్తీర్ణత ధ్రువపత్రం, విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లునివాస ధ్రువీకరణ పత్రంకుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే)ఆధార్ కార్డు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలు
నిర్దేశించిన తేదీ, సమయానికి అసలు ధ్రువపత్రాలతో హాజరుకావాలని, లేకపోతే ఎంపిక ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీడీపీఓ వెంకటరమణమ్మ సోమవారం ఒక ప్రకటన వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల కుదింపు ప్రతిపాదనను వెంటనే విరమించాలి



- తెలంగాణ రక్షణ సేన.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 27 (జన సంఘర్షణ)**
తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు, టీఆర్ ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు జునైద్ ఆధ్వర్యంలోచలో కలెక్టరేట్"కార్యక్రమాన్ని నిర్వహించి, మెదక్ జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల కుదింపు ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలను కుదించే దిశగా అడుగులు వేయడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, విద్యార్థులకు ఇప్పటివరకు ప్రభుత్వం హామీ ఇచ్చిన యూనిఫాంలు పంపిణీ చేయకపోవడం, కొత్త స్కూల్ కిట్లను అందించకపోవడం, ప్రారంభిస్తామని ప్రకటించిన ఉదయం అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) పథకాన్ని అమలు చేయకపోవడం, ప్రభుత్వ పాఠశాలలకు విడుదల చేయాల్సిన 120 కోట్ల నిధులను ఇప్పటికీ విడుదల చేయకపోవడం వంటి అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ తెలంగాణ రక్షణ సేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు జునైద్ మాట్లాడుతూ..విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు కేవల్ నందా, భాను, చౌదరి నవీన్, అలాగే మెదక్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
28 జులై 2026

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. నలుగురు అదుపులో

- మరో వ్యక్తి పరారీ.. ఐదుగురిపై కేసు నమోదు
- అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: పోలీసులు హెచ్చరిక

నర్సింహులపేట/జూలై 27/(జనసంఘర్షణ):



విశ్వసనీయ సమాచారం మేరకు నర్సింహులపేట మండలంలో వ్యభిచార గృహంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఈ ఘటనలో ఒక మహిళతో పాటు ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న మహిళ ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందినవారిగా, ముగ్గురు వ్యక్తులు తొర్రూరుకు చెందిన వారిగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అని ప్రాథమిక సమాచారం వెల్లడైంది. అయితే ఈ విషయంపై అధికారులు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. ఈ ఘటనపై ఎస్సై బానోత్ వెంకన్న మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి నిర్వహించి ఒక మహిళ, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని, మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణానికి పేరుగాంచిన నర్సింహులపేట మండలంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రావడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల హెచ్చరిక: మండలంలో ఎక్కడైనా వ్యభిచారం, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## "ఇందిరమ్మ ఇల్లు రావడంతో లోకాన్ని చూసినంత సంతోషంగా ఉంది"

తాండూరు/జూలై 27/(జన సంఘర్షణ)




కిష్టంపేట్, తాండూరు మండలం: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం తన జీవితంలో వెలుగులు నింపిందని లబ్ధిదారు కామెర నిమ్ము భావోద్వేగంతో తెలిపారు. కండ్లులేని తనలాంటి నిరుపేదకు సొంత ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇందిరమ్మ ఇల్లు లభించడంతో లోకాన్ని చూసినంత సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఆమె అన్నారు. తనలాంటి పేద కుటుంబాలకు అండగా నిలిచి, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను నెరవేర్చిన శ్రీనన్నకు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని కామెర నిమ్ము కృతజ్ఞతలు తెలిపారు. "నా జీవితంలో సొంత ఇల్లు వస్తుందని అనుకోలేదు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో నా ఆనందానికి అవధులు లేవు. ఈ సహాయం నా జీవితాంతం గుర్తుండిపోతుంది" అని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల సాకారం అవుతోందని స్థానికులు పేర్కొన్నారు.

## బి ఎల్ ఎ ల సమావేశం

- దుమ్ముగూడెంమండలం, చర్ల మండలం పరిధిలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, జులై 27(జనసంఘర్షణ):



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, బి ఎల్ ఎ ల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. ఆగస్టు 3వ తేదీ వరకు కేవలం ఎనిమిది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ప్రతి బి ఎల్ ఎ ఒక సైనికుడిలా బాధ్యతతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేసి, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన బి ఎల్ ఎ లు, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడు కొలువైన జిల్లాలో పనిచేయటం అదృష్టం

- సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ.
- పాత్రికేయవృత్తి ఎంతోసంతృప్తినిచ్చింది -సీనియర్ జర్నలిస్ట్ ఎస్ 2
- సూర్యనారాయణ.ఘనంగా 43 వసంతాల విజయోత్సవ వేడుక

కొత్తగూడెం/జూలై 27 /(జనసంఘర్షణ)



తెలుగువారి ఆరాధ్య దైవమైన శ్రీరాముడు కొలువై ఉన్న జిల్లాలో, భూమాత ప్రసాదించిన బొగ్గుకు పుట్టినిల్లయిన ఇల్లందులో జర్నలిస్టుగా పనిచేయటం ఎంతో అదృష్టం అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ అన్నారు. 1983లో ఇల్లందులో అడుగుపెట్టి జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో పనిచేసిన సూర్యనారాయణ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు సోమవారం 43 సంవత్సరాల... విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూర్యనారాయణ మాట్లాడుతూ.. చిన్నప్పటినుండి తనకు జర్నలిజం అంటే చాలా ఇష్టమని పేర్కొంటూ తన పాత్రికేయ ప్రయాణం ఇల్లందులోనే ప్రారంభమైందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి, సమాజానికి విశేషమైన సేవలు అందించడానికిఎంతో బాధ్యతాయుతమైన పాత్రికేయవృత్తి తనకు గొప్ప అవకాశాన్ని ఇచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ప్రెస్ లోనే తన పాత్రికేయవృత్తి ప్రారంభమైందని, ఈ రెండు దినపత్రికలు తనను ఒక మంచి పాత్రికేయునిగా తీర్చిదిద్దాయని, ఈ విషయం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వృత్తిలో ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, వృత్తిలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ,అంకితభావంతో విధులను నిర్వర్తించి ప్రజల ఆదరణ పొందటం ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం సమాజంలో జర్నలిస్టులు చాలా తక్కువ మంది ఉండేవారని, జర్నలిస్టుల పట్ల ప్రజలకు ప్రత్యేక గౌరవం ఉండేదని, అప్పట్లో జర్నలిస్టుగా చెప్పుకోవడం గర్వకారణంగా ఉండేదని అన్నారు. 1983లో ఇల్లందులో ఒక చిన్న మొక్కగా ఉన్న పాత్రికేయరంగం నేడు ఒక మహావృక్షంగా మారిందని ఆయన హర్షం వ్యక్తంచేశారు. సమాజంలో వృత్తినే దైవంగా భావించి సంవత్సరాల తరబడి పత్రికారంగంలో విశేష సేవలు అందించిన జర్నలిస్టులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నేడు పత్రికారంగంలో సాంకేతిక విజ్ఞానం విశేషంగా అభివృద్ధి చెందిందని, ఎటువంటి వ్యయప్రయాసాలు లేకుండా జర్నలిస్టులు వార్తావిశేషాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. కాలానుగుణంగా దినదినాభివృద్ధి చెందుతున్న పాత్రికేయరంగంలో అంకితభావంతో విధులను నిర్వర్తించి వృత్తి గౌరవాన్ని పెంచవలసిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని అన్నారు. రానున్నకాలంలో మీడియారంగం ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఉండాలని, జర్నలిస్టులకు ఎంతో మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సుదీర్ఘకాలంలో తనతో పనిచేసిన జర్నలిస్టులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## వైద్యుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవి









- 'తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,/ జూలై 27 (జనసంఘర్షణ):

హైదరాబాద్‌లోని సోమాజిగూడలో ఉన్న 'ది పార్క్' హోటల్‌లో నిర్వహించిన 'తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్' కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, సమాజ ఆరోగ్య పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న పలువురు వైద్యులను అవార్డులతో సత్కరించారు. వైద్యులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న వైద్యులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో వైద్యులు మరింత అంకితభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎంతో కీలకమైనవని మంత్రి కొనియాడారు.

## మొరం తవ్వకాలపై రెవెన్యూ సరిహద్దు వివాదం

- హుమ్నాపూర్ శివారులో తవ్వకాలు నిలిపివేత.. ట్రాక్టర్‌కు రూ.80 వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు
- హద్దుల సర్వే పూర్తయ్యే వరకు తవ్వకాలు నిలిపివేయాలి.. అధికారుల తీరుపై గ్రామస్తుల ఆందోళన

నిజామాబాద్ ప్రతినిధి / జూలై 27/(జన సంఘర్షణ)

వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న మొరం తవ్వకాల విషయంలో రెవెన్యూ అధికారుల మధ్య సరిహద్దు వివాదం తలెత్తింది. హుమ్నాపూర్ గ్రామ శివారులోని ఓ మహిళకు చెందిన భూమిలో మొరం తవ్వకాలకు చందూర్ రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చినట్లు సమాచారం. అయితే సదరు భూమి తమ మండల పరిధిలోని ఘన్‌పూర్ గ్రామ శివారుకు చెందినదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మొరం తరలించే ప్రతి ట్రాక్టర్‌కు ఘన్‌పూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ. 80 చొప్పున వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమాచారం అందడంతో వర్ని తహసీల్దార్ చందూర్ రెవెన్యూ అధికారులతో చర్చించి, ప్రస్తుతానికి మొరం తవ్వకాలను నిలిపివేయించినట్లు తెలిసింది. భూమి సరిహద్దులపై పలుమార్లు సర్వే నిర్వహించాలని కోరినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించలేదని ఘన్‌పూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు మండలాల రెవెన్యూ పరిధిపై స్పష్టత లేకుండా పెద్ద ఎత్తున మొరం తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.



**అధికారులకు హెచ్చరిక:**

మైనింగ్ శాఖకు సంబంధించిన అనుమతులు, రెవెన్యూ భూముల హద్దులు, తవ్వకాలకు అనుమతుల విషయంలో అధికారులు పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉంది. భూమి సరిహద్దులపై స్పష్టత లేకుండా తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే సమగ్ర హద్దుల సర్వే నిర్వహించి, మైనింగ్ మరియు రెవెన్యూ నిబంధనలను పరిశీలించి, అన్ని అనుమతులు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించిన అనంతరం మాత్రమే తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలి. అప్పటివరకు మొరం తవ్వకాలను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లకుండా, అక్రమ తవ్వకాలకు అవకాశం లేకుండా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే దృష్టి సారించి విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co